వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం.. వార్తను వార్తలాగారాసే దమ్మున్న జర్నలిజంతో..చైర్మన్ ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
సంప్రదించవల్సిన పోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
# వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 121 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 29 - మార్చి - 2026
Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్ ' రాజకీయాలు
## బంగాల్ నుంచి తొలగించండి




★ టీఎంసీ ప్రభుత్వంపై ఛార్జ్ షీట్ విడుదల చేసిన అమిత్ షా

★ మమతా బెనర్జీ బాధితురాలిగా నటిస్తున్నారంటూ ఎద్దేవా

ఢిల్లీ: బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. మమత ఎప్పుడూ బాధితురాలిగా (విక్టిమ్ కార్డు పోలిటిక్స్ ) నటిస్తుంటారని ఆరోపించిన ఆయన, దీదీ ఎత్తుగడలను బంగాల్ ప్రజలు ఇప్పుడు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. శనివారం అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ఛార్జిషీటు విడుదల

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ
## ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు

❖ 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన డీఎంకే-

❖ కాంగ్రెస్‌కు 28 స్థానాలు కేటాయింపు

❖ కొళత్తూరు నుంచి స్టాలిన్, చేపాక్-ట్రిప్లికేన్ నుంచి ఉదయనిధి స్టాలిన్ పోటీ

❖ బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్న మాజీ సీఎం పన్నీర్‌సెల్వం

ఢిల్లీ : ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు అధికార డీఎంకే 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం



స్టాలిన్ మరోసారి కొళత్తూరు నుంచే పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తిరిగి చేపాక్-ట్రిప్లికేన్ నుంచి బరిలో దిగుతున్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కృతులై, ఇటీవల డీఎంకేలో చేరిన మాజీ సీఎం ఓ. పన్నీర్‌సెల్వంకు ఆయన సిట్టింగ్ స్థానమైన బోడినాయకనూర్ నుంచే డీఎంకే టికెట్ ఖరారు చేసింది.

### సీట్ల పంపకం జరిగిందిలా!

సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌కు నాయకత్వం వహిస్తున్న ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), మిత్రపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు , వీసీకే, డీఎండీకే, తదితర పార్టీలతో సీట్ల పంపకాలను పూర్తి చేసింది. ప్రధాన మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు మిగతా..2లో

## మోదీ- ట్రంప్ ఫోన్‌కాల్ లో మస్క్ ఉన్నారా
## క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

● మోదీట్రంప్ మధ్య జరిగిన కాల్‌లో మూడో వ్యక్తి లేరని స్పష్టం

● మస్క్ పాల్గొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించిన కేంద్రం



ఢిల్లీ : పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన ఫోన్ సంభాషణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ఈ సంభాషణలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా పాల్గొన్నారన్న వార్తలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. మార్చి 24న జరిగిన ఈ ఫోన్ కాల్‌లో కేవలం మోదీ, ట్రంప్ మాత్రమే పాల్గొన్నారని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. "ఈ వార్త మా దృష్టికి వచ్చింది. ఆ రోజు జరిగిన ఫోన్ సంభాషణలో ఈ ఇద్దరు నేతలే ఉన్నారు. పశ్చిమాసియా పరిస్థితులపై అభిప్రాయాలు పంచుకోవడానికి అది ఒక అవకాశం మాత్రమే" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఇటీవల ఓ అంతర్జాతీయ మీడియా ప్రచురించిన కథనం ప్రకారం, మస్క్ ఆ కాల్‌లో పాల్గొన్నారని, మిగతా..2లో

## కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై
## బండి సంజయ్ స్పందన




★ ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని...

★ కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు.

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని

# హరీశ్ రావు సోదరుడిపై
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

● హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు.

● సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

● ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు.




హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధమని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు అన్నింటిపై మిగతా..2లో

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై
## హరీశ్ రావు సంచలన ఆరోపణలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు.

"అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు.

"నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి.

హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన




నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి

## 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని - అమరావతి చట్టబద్ధతకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం




విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో 'ఎట్ అమరావతి' పదం చేర్చాలని తీర్మానం

అమరావతి చట్టబద్ధతకు అనుగుణంగా విభజన చట్టంలో సవరణ చేయాలని తీర్మానించిన సీఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానాన్ని శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు స్వయంగా ప్రవేశపెట్టారు. అమరావతి చట్టబద్ధతకు అనుగుణంగా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో ' మిగతా..2లో

## మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ.. రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయం..శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

207 అడుగుల పొడవైన మహామండపం, దానిని ఆనుకుని ఓంకారేశ్వర మందిరం కొలువుదీరనుంది.

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో మరో కీలక ముందడుగు పడింది. హైదరాబాద్ శివార్లలోని గండిపేట మండలం మంచిరేవుల వద్ద రూ.700 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఆయన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూసీ తీరాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మార్చే లక్ష్యంలో భాగంగా మిగతా..2లో

## పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా
## అమరావతిని మార్చలేరు




★ రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయి

★ కియా పరిశ్రమ వచ్చాక అనంతపురం ఐదో స్థానంలోకి వచ్చింది

★ హార్టికల్చర్ ద్వారా రాయలసీమ అభివృద్ధి


# ఇకపై రాజధాని అమరావతికి
# ఇబ్బందులు ఉండవు

▶▶ రాజధాని అమరావతికి ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

▶▶ తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని..

▶▶ టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని తెలిపారు.





అమరావతి, మార్చి 28: ప్రజా రాజధాని అమరావతి అని.. తీర్మానం ఆమోదం తర్వాత కేంద్రానికి పంపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ అసెంబ్లీలో రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇకపై రాజధాని అమరావతికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. శాతవాహనులు అమరావతి నుంచే పాలన సాగించారని గుర్తుచేశారు. ఆ కాలం నాటి అమరావతి విశేషాలను బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగువారిని గతంలో 'మదరాసీలు' అని పిలిచేవారని.. మిగతా..2లో

## వైఎస్సార్సీపీ మళ్లీ రాదు
## వచ్చినా ఏం చేయలేదు

● రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు

● ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది

● అమరావతి తీర్మానంపై అసెంబ్లీలో మాట్లాడిన పవన్ కల్యాణ్



అమరావతి : భారతదేశ భౌగోళిక స్వరూపాన్ని మార్చిన తెలుగువారికి ఇప్పుడు శాశ్వత రాజధాని రూపం లేకపోవటం బాధాకరమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి తీర్మానంపై మాట్లాడిన పవన్ కల్యాణ్, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి అమరావతికి జగన్ చేసిన అన్యాయం వరకూ వివరించారు. ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై కక్ష గట్టిన జగన్ మహిళల్ని రోడ్లపైకి ఈడ్చారని ఆరోపించారు. మహిళలకు మద్దతుగా అమరావతి వెళ్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని తెలిపారు. అప్పట్లో అమరావతి చాలా ఆందోళనగా ఉండేదని గుర్తు చేశారు. చట్టసభలోని సభ్యులకే రక్షణ లేకపోతే బయటి ప్రజల పరిస్థితి గురించి ఏం చెబుతామని పవన్ ఆరోపించారు. జగన్ చేసిన అన్యాయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అమరావతి ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని చెప్పామని, ప్రజలు అర్థం చేసుకుని కూటమిని గెలిపించారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకునే క్రమంలో అడుగు పడిందని తెలిపారు. చట్టసభలో ఇచ్చేది కేవలం హామీ కాదని, చిత్తశుద్ధితో అమలు చేయాల్సి ఒదేనని స్పష్టం చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని - అమరావతి

# చట్టబద్ధతకు శాసనసభ ఏకగ్రీవ ఆమోదం

ఎట్ అమరావతి (అమరావతిలో)' అన్న పదాన్ని చేర్చాలని తీర్మానించారు. సెక్షన్ 5కి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన వివరణలో 'ఏపీ సీఆర్‌డీఏ చట్టం-2014 ప్రకారం నోటిఫై చేసిన కేపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతి' అని చేర్చాలని ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఈ తీర్మానంపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం చంద్రబాబు సమాధానం చెప్పారు. రాజధాని అమరావతిపై చరిత్రాత్మక తీర్మానికి అసెంబ్లీ జైకొట్టింది. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతే అంటూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ సమ్మతి తర్వాత ఈ తీర్మానం పార్లమెంట్ ముందుకు వెళుతుంది. అక్కడ ఆమోదం పొందాక ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కుతుంది. మూడు ముక్కలాట లాంటి వైఎస్సార్సీపీ వికృత క్రీడకు తావు లేకుండా రాజధాని మార్చాలన్న ఆలోచన చేయడానికి కూడా వీల్లేకుండా అమరావతికి చట్టభద్రత వస్తుంది. నవ్యాంధ్ర శాశ్వత రాజధానిగా అమరావతి చిరస్థాయిగా నిలిచిపోతుంది. కేంద్రానికి తీర్మానం: అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. తీర్మానం ఆమోదం అనంతరం శాసనసభను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిరవధికంగా వాయిదా వేశారు. సభ వాయిదా పడగానే చారిత్రాత్మక తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ కేంద్రానికి పంపించింది. తీర్మానాన్ని కేంద్ర హోంమంత్రి, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ లకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెంటనే పంపించారు. తీర్మానం ప్రతులను హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ పంపించారు. ఇక ఇబ్బందే ఉండదు: ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఇక ఇబ్బంది ఉండదనే తీర్మానించామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజధానులు కోల్పోవటం విమర్శలు, వివక్షత, అవమానాలు తెలుగువాళ్లం దశాబ్దాలుగా భరిస్తూనే వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళంలో ఉన్నామని వ్యాఖ్యానించారు. విభజన సమయంలో సమన్యాయం చేయాలని తాను కోరితే, ఇప్పుటి వైఎస్సార్సీపీ నాయకుడు నాడు పార్లమెంటులో ఉండి కెమెరాలు నుంచి తప్పించుకు తిరిగాడని దుయ్యబట్టారు. అభివృద్ధి వికేంద్రీకరణ నినాదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించామని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతి, హైదరాబాద్ లు దేశంలో ఒకటి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని తేల్చిచెప్పారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఇక ఇబ్బంది ఉండదనే ఈ తీర్మానించామని వెల్లడించారు.

## దీదీ చేసేవన్నీ 'విక్టిమ్ కార్డ్ ' రాజకీయాలు

# బంగాల్ నుంచి వీజని తొలగించండి

చేస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "మమత బెనర్జీ ఎప్పుడూ బాధితురాలిగా నటిస్తూ రాజకీయాలు చేస్తుంటారు. కొన్ని సార్లు ఆమె కాలు విరగ్గొట్టుకుంటారు. మరికొన్ని సార్లు తలకు కట్టుకుంటారు. కొన్ని సార్లు అనారోగ్యానికి గురవుతారు. ఆపై మళ్లీ ఎన్నికల సంఘం ముందు నిలబడి ఆ సంస్థను దూషిస్తూ నిస్సహాయతను ప్రదర్శిస్తుంటారు. కానీ ఇప్పుడు ఈ విక్టిమ్ కార్డు రాజకీయాలను బంగాల్ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారు. అదే విషయాన్ని ఆమెకు చెప్పడానికి నేను ఇక్కడకు వచ్చాను. "

– అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

దేశంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి కనిపించలేదు. దీనికి కారణం ఏమిటో బంగాల్ ప్రజలకు మమతా బెనర్జీ సమాధానం చెప్పాలి. ఆమె ఎస్ ఐఆర్ పై ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ రోజు నేను బంగాల్ ప్రజలను అడుగుతున్నాను. దేశంలోకి చొరబడినవారు బంగాల్ భవిష్యత్ ను నిర్ణయించేందుకు మనం అనుమతించాలా? నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నా, ఓటర్ల జాబితా నుంచే కాదు, దేశం నుంచి కూడా చొరబాటుదారులను వెళ్లగొట్టడమే బీజేపీ పార్టీ అజెండా" అని అమిత్ షా తేల్చిచెప్పారు. బంగాల్ లో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే! లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది. అంతేకాదు 45 రోజుల్లోగా సరిహద్దు వెంబడి కంచె వేయడానికి అవసరమైన భూమిని రాష్ట్ర బీజేపీ సర్కార్, కేంద్ర ప్రభుత్వానికి అందిస్తుంది. మేము కచ్చితంగా అక్రమ చొరబాట్లను అరికడతాం' అని అమిత్ షా పేర్కొన్నారు.ఇక ఇతర వర్గాలేవీ మిగిలి లేవా? ఓబీసీ హోదాను ఇకపై మతం ఆధారంగా నిర్ణయించాలా? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాదు ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగదని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు వయోపరిమితి పెంపు

బీజేపీ అధికారంలోకి రాగానే, రిక్రూట్ మెంట్ కుంభకోణాల వల్ల ఏజ్ లిమిట్ దాటిపోయిన యువతకు 5 ఏళ్లపాటు వయోపరిమితి సడలింపు ఇస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాం పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడతామన్నారు. ముఖ్యంగా యువతకు ఎస్ఎస్ సీ నియామకాల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు.

### టీఎంసీని ఓడించాలి!

బంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యకుడు సమీక్ భట్టాచార్యతో కలిసి, అమిత్ షా కోల్ కతాలో టీఎంపీ ప్రభుత్వంపై శనివారం ఛార్జిషీటు విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో బంగాల్ ప్రజలు భయం, విశ్వాసాల్లో ఏదో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. టీఎంసీ అధికారంలోకి రావడానికి అబద్ధాలు, భయం, హింస మూలాధారాలుగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా బీజేపీ 2011 నుంచి పోరాడుతోందని అన్నారు. బంగాల్ నుంచి టీఎంసీని తొలగించాలని ప్రజలను ఆయన కోరారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## హరీశ్ రావు సోదరుడిపై

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. వద్దిరాజు రవిచంద్ర వంటి వారిని బీఆర్ఎస్ నాయకులు బెదిరించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు.

## మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై

# హరీశ్ రావు సంచలన ఆరోపణలు

నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు. తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

## కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన

బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## మూసీ తీరంలో ఆధ్యాత్మిక శోభ.. రూ.700 కోట్లతో

## ఓంకారేశ్వర ఆలయం..శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

8 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సూచనల మేరకు ఈ ఆలయ డిజైన్‌ను ఖరారు చేశారు. ఆలయ ప్రవేశంలో 100 అడుగుల ఎత్తైన రాజగోపురం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక మండపాలు నిర్మిస్తారు. 207 అడుగుల పొడవైన మహామండపం, దానిని ఆనుకుని ఓంకారేశ్వర మందిరం కొలువుదీరనుంది. యాదగిరిగుట్ట తర్వాత రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద గర్భాలయంగా ఇది నిలవనుంది. రామప్ప, యాదగిరిగుట్ట నిర్మాణాల్లో వాడిన నాణ్యమైన కృష్ణశిలతోనే ఈ ఆలయాన్ని కూడా నిర్మించనుండటం విశేషం. ఈ ప్రాజెక్టులో భాగంగా మూసీ నది మధ్యలో 100 అడుగుల భారీ శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. నదిపై చెక్‌డ్యామ్ నిర్మించి బోటింగ్ వంటి పర్యాటక సౌకర్యాలను కల్పించనున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 2,000 వాహనాలకు సరిపడా పార్కింగ్ వసతి, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నేరుగా కనెక్టివిటీ కల్పిస్తారు. సమీపంలోని శతాబ్దాల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం ఉన్న గుట్టపైకి వెళ్లేందుకు అత్యాధునిక తీగల వంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే 1400 ఏళ్ల నాటి చాళుక్యుల కాలం నాటి మచిలేశ్వర ఆలయం, 800 ఏళ్ల నాటి కాకతీయుల వీరభద్రస్వామి ఆలయం ఉన్నాయి. చేప ఆకారంలో శివలింగం ఉండటంతో ఈ ఆలయానికి మచిలేశ్వరుడు అనే పేరు వచ్చింది. ఇప్పుడు నిర్మించబోయే అధునాతన ఓంకారేశ్వర ఆలయంతో ఈ ప్రాంతం ప్రాచీన, ఆధునికతల సంగమంగా మారి 'చిన్న శ్రీశైలం'గా ప్రసిద్ధి చెందుతుందని ప్రభుత్వం, భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవు

మొదటి పేజి తరువాయి

టీడీపీ ఆవిర్భావం తర్వాత మదరాసీ అనే ముద్ర పోయిందని చంద్రబాబు గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ టీడీపీ అని ఆయన పేర్కొన్నారు. విభజన సమయంలో సమన్యాయం కోసం తాము కోరినట్లు చంద్రబాబు చెప్పారు. ఆనాడు పార్లమెంట్‌లో జగన్ కనిపించకుండా దాక్కున్నారని విమర్శించారు. విభజన తర్వాత ఏపీలో కార్యాలయాలు లేవని, బస్సులో ఉండి పరిపాలన చేశామని ఆయన వెల్లడించారు. అమరావతిలో అసెంబ్లీ, సచివాలయ భవనాలను కేవలం 9 నెలల్లోనే పూర్తి చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### అదే నా సంకల్పం...

సింగపూర్ సహకారంతో ఆ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరామని సీఎం తెలిపారు. 'ముందు దేశం బాగుండాలి.. అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి' అని అన్నారు. తెలుగు వాళ్లకు చెందిన



హైదరాబాద్, అమరావతి తొలి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. విజయవాడ- గుంటూరు మధ్య రాజధాని పెట్టాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పిందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.

### ఆ రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం..

ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి రాజధాని అమరావతికి బేషరతుగా మద్దతు ఇస్తామని చెప్పారని.. కానీ రోజుకో మాట మార్చేసి ఊసరవెల్లి రాజకీయాలు చేశారని సీఎం విమర్శించారు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేశారన్నారు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చని.. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించగా 58 రోజుల్లో 34 వేల ఎకరాలను రాజధాని కోసం ఇచ్చేశారన్నారు. రాజధానికి, రాష్ట్రానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని సీఎం తెలిపారు. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వక్తులు తోటలకు నిప్పు పెట్టారని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకుకు ఈమెయిళ్లు పెట్టారని ఫైర్ అయ్యారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని... అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీపీ మళ్లీ రాదు - వచ్చినా ఏం చేయలేదు

మొదటి పేజి తరువాయి

ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి : భూమి ఇచ్చిన చిన్న రైతులతో పాటు మిత్తల్ వంటి పారిశ్రామికవేత్తలు కూడా స్థిరత్వం అడుగుతున్నారని, మనం ఐక్యంగా ఉంటేనే ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని పవన్ కల్యాణ్ గట్టిగా చెప్పారు. మనం ప్రాంతీయ భావనలు పక్కన పెట్టి ఆంధ్రా అని చెప్పుకుందామని, ఒకటే నేల, ఒకటే రాష్ట్రం, ఒకటే జాతి అని బలంగా చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ఎవరికి డబ్బులు ముఖ్యం కాదని, ఎవరి ఆదాయమార్గాలు వారికున్నాయని చెప్పారు. నేరమయ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, అప్పుడే ఏపీకి పెట్టుబడులు బలంగా వస్తాయని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని స్వయంగా చూశామని, చంద్రబాబుని అప్పుడు కొందరు విమర్శించినా ఇప్పుటి తరం ఆనాటి పనుల ఫలితాన్ని అనుభవిస్తోందని వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ గతంలో ఉండేవని సైబరాబాద్ మాత్రం చంద్రబాబు సృష్టించిన నగరమని కొనియాడారు. ఇలాంటి నమ్మకంతోనే అమరావతి శాశ్వత రాజధాని అన్న తీర్మానానికి సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు : "పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితం వల్ల ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లయినా ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకుంటున్నాం. ఇప్పటికీ రాజధాని, సరైన హైకోర్టు లేదని తలుచుకుంటే బాధేస్తోంది. రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు, ఆంధ్ర వేరు అనే భావన లేదు తెలుగునేల అనే భావన ఉండేది. రాష్ట్రాన్ని విభజించేటప్పుడు కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాష్ట్రం ఏర్పడే నాటికి సరైన కార్యాలయాలు లేవు. చంద్రబాబు బలమైన ఆశావాది కాబట్టి, కార్యాలయాలు లేకపోయినా పనిచేశారు. టెంట్ వేసుకొని అయినా పని చేద్దామని చంద్రబాబు ఆశించారు. ఏపీపై ఉన్న గౌరవం వల్లే 2014లో చంద్రబాబుకు మద్దతు ఇచ్చాను. చంద్రబాబు లాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటే బాగుంటుందని మద్దతు ఇచ్చాను. రాజధాని కోసం మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగానే భూములు ఇచ్చారు. ఎలాంటి గొడవలు లేకుండా 33 వేల ఎకరాలు రాజధాని కోసం సేకరించారు. 2019లో ప్రభుత్వం మారాక అమరావతిపై కక్ష కట్టారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను వైఎస్సార్సీపీ హయాంలో హింసించారు" అని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. "వైఎస్సార్సీపీ హయాంలో మూడు రాజధానుల ప్రతిపాదన చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని సమస్యను పరిష్కరించకపోగా, కఠినం చేశారు. వైఎస్సార్సీపీ మళ్లీ వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. వైఎస్సార్సీపీ మళ్లీ రాదు, వచ్చినా ఏం చేయలేదు. అమరావతి రైతుల కోసం మనందరం ఒకే మాటపై కట్టుబడి ఉండాలి. అమరావతిపై జనసేన ఎప్పుడూ మాట మార్చదు, దీనికి కట్టుబడి ఉన్నాం. భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన రాష్ట్రమే రాజధాని లేకుండా తయారైంది. ప్రాంతీయ విద్వేషాలు ఎందుకు, మనమంతా ఆంధ్రులం.

# పొరపాటున ఏ తుగ్లక్ వచ్చినా అమరావతిని మార్చలేరు

మొదటి పేజి తరువాయి

అమరావతి : భవిష్యత్తులో ఏ తుగ్లక్ లాంటి వ్యక్తి వచ్చినా రాజధానిగా అమరావతిని మార్చలేని విధంగా రక్షణ కల్పిస్తున్నామని మంత్రి లోకేశ్ అన్నారు. అమరావతి ఏకైక రాజధానిగా అన్ని జిల్లాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అమరావతిపై నేటి తీర్మానం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు శాస్వత పునాది వేసి, వారి ఆశలకు రెక్కలు తొడుగుతోందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే సమావేశం అంటూ జై అమరావతి అని సభలో లోకేశ్ నినదించారు. జెన్‌జీ తరం గుర్తించుకోవాలి: ఏపీకి, అమరావతికి జగన్ అనుకూలమో వ్యతిరేకమో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలు కొనసాగుతూ, అభివృద్ధిని కూడా కొనసాగిస్తాయని కానీ వైఎస్సార్సీపీ మాత్రం రాష్ట్రాన్ని తీవ్రంగా విధ్వంసం చేసిందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు, ముఖ్యంగా జెన్‌జీ తరం గుర్తించుకోవాలని సూచించారు. జగన్ ఉంటే ఏపీకి రామని పెట్టుబడిదారులు చెబుతున్న విషయాన్నీ యువత గమనించాలన్నారు. రాజధానిగా అమరాతిని అభివృద్ధి చేయడంతో పాటు అన్ని జిల్లాలను సమాన దృష్టితో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మళ్లీ జగన్ మాయలో పడవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి వల్ల ఎంతోమంది జీవితాలు మారాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాజధాని భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారని తెలిపారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానంపై చర్చ సందర్బంగా లోకేశ్ మాట్లాడారు. అభివృద్ధిలో ఒకప్పుడు అనంతపురం చివరి స్థానంలో ఉండేదని, కియా పరిశ్రమ వచ్చాక, అనంతపురం 5వ స్థానంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రాజధానిపై ప్లేటు ఫిరాయించి: హార్టికల్చర్ ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమను అభివృద్ధి చేశారని, ఉత్తరాంధ్రకు అనేక పరిశ్రమలను తీసుకొచ్చారని మంత్రి లోకేశ్ అన్నారు. ఎన్నికలకు ముందు రాజధానిగా అమరావతి ఉంటుందని జగన్ ప్రకటించారు. అయితే ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన తర్వాత, రాజధానిపై ప్లేటు ఫిరాయించారన్నారు. మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని మంత్రి లోకేశ్ జగన్ పై మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపినందుకు మమ్మల్ని దూషించారని, ఉత్తరాంధ్రకు జగన్ ఏమైనా చేశారా? అని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ ఉండేందుకు ఒక ప్యాలెస్ కట్టుకున్నారని, అమరావతి రైతులకు అబద్ధం చెప్పినందుకు జగన్ క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. "అమరావతి కోసం రైతులు పోరాడారు. ఎప్పుడూ గడప దాటని మహిళలు కూడా పోరాడారు. రాజధానిలో తిరగాలంటే జగన్ పరదాలు కట్టుకుని తిరిగేవారు. తప్పు చేశానని జగన్ కు తెలుసు కాబట్టే, పరదాల చాటున తిరిగారు. ఆందోళన చేస్తున్న మహిళలను జుట్టుపట్టుకొని లాగారు. ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణే మా విధానం. రైతుల పోరాటాలను కవరేజ్ చేస్తున్న ఈటీవీ విలేఖరి పై రేప్ కేసు పెట్టారు. అమరావతి రైతులకు అండగా నిలబడిన మమ్మల్ని దూషించారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబు పై దాడి చేసేందుకు కూడా యత్నించారు"

# మోదీ- ట్రంప్ ఫోన్‌కాల్ లో మస్క్ ఉన్నారా క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఇది యుద్ధ పరిస్థితుల్లో ఇద్దరు దేశాధినేతల మధ్య జరుగుతున్న కీలక సంభాషణలో ఒక ప్రైవేట్ వ్యక్తి పాల్గొనడం అరుదైన విషయం అని పేర్కొంది. అయితే ఈ వార్తలపై అధికారిక ప్రకటనల్లో ఎక్కడా మస్క్ ప్రస్తావన లేకపోవడం సందేహాలకు తావిచ్చింది.

సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై చర్చ!

ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం అధికారికంగా స్పందిస్తూ ఆ కథనాలను తోసిపుచ్చింది. మరోవైపు అమెరికా వైట్ హౌస్ కూడా ఈ విషయంపై స్పష్టంగా స్పందించకుండా, మోదీ ట్రంప్ మధ్య సంభాషణ ఉపయోగకరంగా జరిగిందని మాత్రమే పేర్కొంది. మోదీ- ట్రంప్ ఫోన్ కాల్ ప్రధానంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై జరిగింది. ముఖ్యంగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా మధ్య జరుగుతున్న ఘర్షణలు, సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి పరిస్థితి పై ఇద్దరు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధి ప్రపంచ ఇంధన సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మార్గం ద్వారా భారీగా చమురు, వాయువు రవాణా జరుగుతుంది. ప్రస్తుతం ఇరాన్ నియంత్రణ, యుద్ధ ప్రభావం కారణంగా ఈ మార్గంలో అంతరాయం ఏర్పడటంతో గ్లోబల్ మార్కెట్లపై ప్రభావం పడుతోంది. ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, హర్మూజ్ జలసంధి ఎప్పటికప్పుడు తెరిచి ఉండాలని, అది భద్రంగా, అందుబాటులో ఉండటం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత అవసరమని మోదీ తన అభిప్రాయం వెల్లడించారు.

ఇరాన్‌తో చర్చలు జరగవచ్చు!

ఫోన్ కాల్ అనంతరం మోదీ ఎక్స్ లో చేసిన పోస్టులో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. "పశ్చిమాసియా పరిస్థితులపై ట్రంప్‌తో మాట్లాడాను. ఉద్రిక్తతలు తగ్గి శాంతి నెలకొనాలని భారత్ కోరుకుంటోంది. హర్మూజ్ జలసంధి భద్రత ప్రపంచానికి కీలకం" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అమెరికా తరఫున ఇరాన్‌తో చర్చలు జరగవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి. ట్రంప్ ప్రత్యేక దౌత్య ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ, ఇరాన్ ఈ వారం చర్చలకు ముందుకు రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికకు ఇరాన్ స్పందిస్తే సమస్యలు పరిష్కారం కావచ్చని తెలిపారు. అయితే మరోవైపు యుద్ధ వాతావరణం మాత్రం ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, గల్ఫ్ ప్రాంతాల్లో క్షిపణి దాడులు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలు, ఇంధన కేంద్రాలు లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల మధ్య మోదీ ట్రంప్ ఫోన్ కాల్ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అందులో మస్క్ పాల్గొన్నారన్న వార్తలపై స్పష్టత రావడంతో ఊహాగానాలకు చెక్ పడింది. మొత్తానికి, పశ్చిమాసియా సంక్షోభం, ఇంధన భద్రత, అంతర్జాతీయ శాంతి వంటి కీలక అంశాలపై భారత్ తన స్థానం స్పష్టంగా వెల్లడించగా, మస్క్ వివాదం మాత్రం తాత్కాలిక చర్చగా ముగిసింది.

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ- ఇతర మిత్రపక్షాలకు 42 సీట్లు కేటాయింపు

మొదటి పేజి తరువాయి

28 స్థానాలు కేటాయించారు. ప్రేమలత విజయకాంత్ నేతృత్వంలోని దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) పార్టీకి 10 స్థానాలు దక్కాయి. విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) పార్టీకి 8 స్థానాలు కేటాయించగా, సీపీఎం, సీపీఐ చెరో 5 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. వైకో నేతృత్వంలోని మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే) పార్టీకి మధురై సౌత్ సహా 4 స్థానాలు ఇచ్చారు. కాగా మిత్రపక్షాలకు చెందిన మరో 11 మంది అభ్యర్థులకు కూడా సీట్లు కేటాయించారు. అయితే వీరు డీఎంకే పార్టీ గుర్తు అయిన 'ఉదయించే సూర్యుడు'పైనే బరిలోకి దిగుతున్నారు.

ఎందుకింత జాప్యం?

తమ కూటమి సీట్ల పంపకం విషయంలో జరిగిన జాప్యంపై డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ స్పందించారు. కూటమిలోని పార్టీలు, తమ మధ్య సమతుల్యమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా ఓపికగా చర్చలు జరిపాయని, అందుకే ఇంత సమయం పట్టిందని అన్నారు.

కీలక స్థానాలు ఇవే!

ఈసారి మంత్రి సెంథిల్ బాలాజీ- కరూర్ స్థానం నుంచి మారి, కోయంబత్తూరు సౌత్ నుంచి బరిలోకి దిగుతున్నారు. కాగా, సిట్టింగ్ మంత్రులైన కేఎన్ నెహ్రూ- మధురై సెంట్రల్ , తిరుచి వెస్ట్ నుంచి మళ్లీ ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. మంత్రి టీఆర్ బీ రాజా మళ్లీ మన్నార్గుడి నియోజకవర్గంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నారు. మరో మంత్రి ఐ పెరియస్వామికి దిండిగల్ , మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యమొళికి తిరువేరుంబార్ , గీతా జీవన్ కు తూత్తుకిడి సీట్లు కేటాయించారు. ఇవన్నీ డీఎంకేకు అత్యంత కీలకమైన స్థానాలు. ఇక వేలచ్చేరి, ఈరోడ్ నియోజకవర్గాలు మళ్లీ కాంగ్రెస్ కోటాలోకే వచ్చాయి. ఇక ఉదగమండలంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. కాంగ్రెస్ కు చెందిన ఇతర ముఖ్యమైన స్థానాల్లో శ్రీపెరుంబుదూర్ , కడలూరు, మైలాడుతురై, శివకాశి, కృష్ణగిరి, కన్యాకుమారి ప్రాంతంలోని విళవన్ కోడ్ , కిళ్లియూర్ నియోజక వర్గాలున్నాయి. మరోవైపు వామపక్ష పార్టీలు వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన స్థానాలను దక్కించుకున్నాయి. సీపీఐ తిరుప్పూర్ (నార్త్ ), భవానినగర్ , సీపీఐ(ఎం) పళని, తిరువొత్తియూర్ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనుంది. వీసీకేకు కట్టుమన్నార్కోవిల్ , తిరుప్పోరూర్ లాంటి నియోజకవర్గాలను కేటాయించారు. ఎండీఎంకే మధురై సౌత్, సిర్కాళితో సహా పలు కీలక స్థానాలు దక్కాయి.

మ్యానిఫెస్టో ఎప్పుడు?

ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ఈ కూటమి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మార్చి 29న తన మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

డీఎంకేలో 60 కొత్త ముఖాలు

డీఎంకే ఈసారి చాలా జాగ్రత్తగా తన అభ్యర్థులను ఎంచుకుంది. ఇందులో అనుభవజ్ఞులతోపాటు, 60 మంది కొత్త వారికి అవకాశాలను కల్పించింది. డీఎంకే అభ్యర్థుల్లో 29 మంది న్యాయవాదులు, 17 మంది ఇంజినీర్లు, 15 మంది డాక్టర్లు, 7 పీహెచ్ డీ పట్టభద్రులు ఉన్నారు. అంతేకాదు 18 సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించారు.

గట్టిపోటీ తప్పదా?

ఇప్పటికే ఏఐఏడీఎంకే, ఎన్ డీఏ కూటమి కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. మరోవైపు విజయ్ నేతృత్వంలోని టీవీకే కూడా మొదటిసారి బరిలోకి దిగుతోంది. అయినప్పటికీ ప్రధాన పోటీ డీఎంకే, ఏఐఏడీఎంకేకు మాత్రమే ఉండొచ్చని అంచనాలున్నాయి. మరి తమిళ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి.

# తొలి ముద్ద' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. "బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుంది. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి" అని సీఎం అన్నారు.

నిర్భయం
ఆదివారం, మార్చి 29,2026

## పాలెం ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించిన విద్యార్థులు.



నాగర్ కర్నూల్ బ్యూరో మార్చి 29 (వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బిజినపల్లి మండలంలోని పాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ కర్మాగారాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ మరియు కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటన నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి దివ్య హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై మార్గదర్శనం చేశారు. ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఫిలిక్స్ ఎకో గ్రీన్ ఎనర్జీ సంస్థకు చెందిన పారిశ్రామికవేత్త వేణు తుమ్మల ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవసరం, రీసైక్లింగ్ ప్రక్రియ, దాని ప్రయోజనాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. వ్యర్థ ప్లాస్టిక్‌ను ఎలా శుద్ధి చేసి తిరిగి ఉపయోగపడే పదార్థాలుగా మారుస్తారో ప్రదర్శనతో సహా తెలియజేశారు. ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా స్థాపించబడిన ప్లాస్టిక్ రీసైక్లింగ్ కేంద్రం పాలెంలో ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో వ్యర్థ ప్లాస్టిక్‌ను పూర్తిగా రీసైక్లింగ్ చేసి ఆయిల్, గ్యాస్, కార్బన్ వంటి ఉత్పత్తులుగా మారుస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సుమారు 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా జీరో ప్లాస్టిక్ వ్యర్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ యూనిట్ పనిచేస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అన్నీ హంగులతో నూతన ఫంక్షన్ హాల్



సూర్యాపేట బ్యూరో మార్చి 28 వార్త నిర్భయం

సూర్యాపేట:అన్ని హంగులతో శ్రీ వెంకటేశ్వర ఏసి కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్.వి కాలేజ్ గ్రౌండ్ ఆవరణంలో మానేపల్లి లక్ష్మయ్య(పరిటాల రవి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఫంక్షన్ హాలుకు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహాలకు అవసరమైన డిజైన్‌తో, సకల సౌకర్యాలతో ఫంక్షన్ హాల్ నిర్మించారన్నారు. వివాహాలతో పాటు ఇతర ఫంక్షన్లు చేసుకునేందుకు అనువుగా ఈ ఫంక్షన్ హాల్‌ను ఉంది అని అన్నారు. పెద్ద హాల్ తోపాటు భోజనాలు చేసేందుకు అనువుగా డైనింగ్ హాల్, వంటలు వండేందుకు కిచెన్, పూర్తి స్థాయిలో లైటింగ్, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. చుట్టూ కంపౌండ్ వాల్ ఏర్పాటు చేశారు. టాయిలెట్స్, ఇతర సౌకర్యాలు కల్పించడంతో అన్ని హంగులతో ఫంక్షన హాల్ పూర్తి చేశారన్నారు. ఈ ఫంక్షన్ హాల్ ను సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు టౌన్ అధ్యక్షులు దేగల రమేష్ మదం ఉపేందర్, మదంశెట్టి నాగేశ్వరరావు, మదంశెట్టి వీరయ్య, నిర్వాహకులు మానేపల్లి లక్ష్మయ్య(పరిటాల రవి) మానేపల్లి సాయి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పన్ను రూల్స్.

## జీత నిర్మాణంలో భారీ మార్పులు!




హైదరాబాద్: మార్చి 28 (వార్త నిర్భయం)

కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడంతో దేశవ్యాప్తంగా జీతభత్యాలు పొందే ఉద్యోగులపై ప్రభావం చూపే విధంగా కీలక పన్ను మరియు జీత నిర్మాణ మార్పులు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. పన్ను రేట్లు పెరగకపోయినా, జీతంలోని భాగాల విభజన, అలవెన్సులు మరియు ఇతర ప్రయోజనాలపై పన్ను విధానం కఠినతరం కావడంతో ఉద్యోగుల్లో ఆసక్తి, ఆందోళన వ్యక్తమవుతోంది.ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అమలు చేయనున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఉద్యోగుల మొత్తం కాస్ట్ టు కంపెనీ (జుజ) యథాతథంగా ఉన్నప్పటికీ, జీత నిర్మాణంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు పన్ను రహితంగా లేదా సడలింపుతో లెక్కించిన కొన్ని అలవెన్సులు, రీయింబర్స్‌మెంట్లు మరియు ఇతర ప్రయోజనాలను కొత్త నిబంధనల ప్రకారం స్పష్టంగా పన్ను పరిధిలోకి తీసుకురానున్నారు. ముఖ్యంగా కార్మిక చట్టాల ప్రకారం ఉద్యోగి బేసిక్ జీతం మొత్తం జుజలో కనీసం 50 శాతం ఉండాలి అనే నిబంధన అమలు మరింత కఠినతరం కానుంది. దీని ప్రభావంగా ప్రావిడెంట్ ఫండ్ (ూఖీ) మరియు గ్రాట్యుటీ లెక్కింపులు పెరిగే అవకాశం ఉంది. దీర్ఘకాలంలో ఉద్యోగులకు ఇది ప్రయోజనకరమైనప్పటికీ, తక్షణంగా చేతికి వచ్చే టేక్-హోమ్ జీతం కొంత తగ్గే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు.అదనంగా కంపెనీలు ఉద్యోగులకు అందించే కొన్ని సౌకర్యాలపై కూడా పన్ను విధింపు మరింత స్పష్టంగా నిర్వచించబడింది. కంపెనీ వసతి, వ్యక్తిగత ఉపయోగానికి ఆఫీస్ వాహనం, డ్రైవర్, గృహ సేవలు, యుటిలిటీ బిల్లులు, పిల్లల విద్య ఖర్చులు వంటి ప్రయోజనాలు నిర్దిష్ట పరిమితిని మించితే వాటిని పన్ను విధించదగిన ఆదాయంగా పరిగణించనున్నారు.నిపుణుల సూచనల ప్రకారం, ఉద్యోగులు తమ పన్ను ప్రణాళిక (ఝ× ూశ్రీఝఅఅఱఅస్త్ర)ను ముందుగానే సరిచేసుకోవడం అవసరం. పన్ను మినహాయింపులు పొందే పెట్టుబడులు, బీమా పాలసీలు,ూఖీ, చీూ వంటి పథకాలలో పెట్టుబడులు పెంచడం ద్వారా పన్ను భారం తగ్గించుకోవచ్చు. అలాగే కొత్త పన్ను విధానం (చీవష ఝ× =వస్త్రఱఎవ) మరియు పాత పన్ను విధానం (ూశ్రీస ఝ× =వస్త్రఱఎవ) మధ్య సరైన ఎంపిక చేయడం కూడా కీలకం.మొత్తంగా, కొత్త పన్ను నిబంధనలు ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రతను పెంచే దిశగా ఉన్నప్పటికీ, తక్షణంగా చేతికి వచ్చే జీతంపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అందువల్ల ఉద్యోగులు తమ జీత నిర్మాణం, పన్ను విధానం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరం.

# హాలో జడ్చర్ల చలో అసెంబ్లీ

### జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన కై అసెంబ్లీ ముట్టడి



జడ్చర్ల మార్చి 28 వార్త నిర్భయం

జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన కోసం మరోసారి ఉద్యమనికి సాధన సమితి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ హాలో జడ్చర్ల కార్యక్రమాన్ని తల పెట్టినట్లు జడ్చర్ల రెవెన్యూ డివిజన్ కోఆర్డినేటర్ బుర్గుపల్లి కృష్ణ యాదవ్ డాక్టర్ వద్యావత్ రమేష్ నాయక్ లు అన్నారు.జడ్చర్ల యంఆర్పి,భవన్ వద్ద జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్లు డాక్టర్ వద్యావత్ రమేష్ నాయక్,బూరుగుపల్లి కృష్ణ యాదవ్ గార్ల ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి, మాట్లాడుతూజడ్చర్ల నియోజకవర్గనికి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి కొల్లూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి జడ్చర్ల రూరల్ మరియు అర్బన్ మండలాలుగా ఏర్పాటు చేయాలని 2016వ సంవత్సరం నుండి నేటి వరకు గత పది సంవత్సరాలుగా పలుదపాలుగా చేపట్టిన ఉద్యమాల ఫలితంగా మాజీ శాసనసభ్యులు దీక్షాస్థలి దగ్గర తాజా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అసెంబ్లీ యందు చర్చించడం, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడంతో ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు జడ్చర్ల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కార్యాచరణకు సిద్ధం అని హామీ,వాగ్దానం ఇచ్చినా నేటి వరకు ఖచ్చితమైన కార్యాచరణ చేపట్టకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఉద్యమాన్ని పునఃప్రారభిస్తున్నం అని కోఆర్డినేటర్లు వద్యావత్ డాక్టర్ రమేష్ నాయక్ బుర్గుపల్లి కృష్ణ యాదవ్ లు తెలిపారు. అందులో భాగంగానే జడ్చర్ల నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలి,అలాగే నవాబ్ పేట్ మండలంలోని కొల్లూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి,జడ్చర్ల మండలాన్ని రూరల్ మరియు అర్బన్ మండలాలుగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం లేకపోతే ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు అనగా మార్చి 30వ తేదీన జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి సిద్ధం అని హెచ్చరించారు.అదేవిధంగా జడ్చర్ల రెవెన్యూ డివిజన్ హోదాతో పాటు కొల్లూరు, జడ్చర్ల రూరల్ అర్బన్ మండలాల ఏర్పాటు సాధనకై అమరణ నిరాహార దీక్షతో పాటు నిరంతర ఉద్యమాలకు సిద్ధం అని తెలుపుతూ జడ్చర్ల ప్రజల చిరకాల కోరిక అయిన జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన,కొల్లూరు,జడ్చర్ల రూరల్, అర్బన్ మండలాల ఏర్పాటు అనే ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు జరుగుతున్న ఉద్యమానికి జడ్చర్ల లోని గల అన్ని రాజకీయ,ప్రజా,కుల సంఘాలు, విద్యార్థి,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజలు, మేధావులు, కళాకారులు, సామాజిక వేత్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు లోకేష్ నాయక్,ఎంఆర్పిఎస్ నాయకులు బుద్దోళ్ళ భీమ్ రాజ్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గోపాల్,సురభి విజయ్,మాచారం శ్రీనివాస్,చిన్న గోపాల్,శివ రాములు,వెంకటేష్,నెక్కొండ చారి,జంబులయ్య పాల్గొన్నారు

# చరిత్ర హీనమైన తీర్పు..

### రాజ్యాంగాన్ని కాపాడేది ఎవరు..?

### చరిత్ర హీనమైన తీర్పును వెల్లడించిన సుప్రీం ధర్మాసనం




(వార్త నిర్భయం ఎడిటర్ కాడే పాగు అశోక్) ఈ భారత దేశంలో మొత్తం మీదుగా క్రైస్తవులు ముస్లింలు దేశంలో ఉండొద్దా దిక్కుమాలిన రాజకీయాలు చేస్తే ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ.న్యాయమూర్తులే ఇలా ప్రవర్తిస్తే రాజ్యాంగాన్ని రక్షించేది ఎవరు ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 భారత రాజ్యాంగంలో భాగాలు ఉన్నత వర్గాలు షెడ్యూల్ కులాల్లో చేరిపొండి ఏ బాధలు ఉండవుఆర్టికల్ 137 ప్రకారం తీర్పును సవరించుకునే హక్కు ఉందిభారతదేశ లౌకికవాదాన్ని విభాగించి మతాలకు రుద్దడం తీవ్రమైన నేరంలా. పరిగణించాలి భారత రాజ్యాంగానికి విరుద్ధమైన నిర్ణయాలను ఉత్తర్వుల రూపంలో వెలువరించే ముందు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదంటూ తీవ్రంగా విమర్శలు వెళ్ళబడుతున్నాయి 1950 లోని భారత రాష్ట్రపతి ఉత్తర్వులకన్నా భారత రాజ్యాంగం ప్రధానమైనది కాదా సుప్రీం కోర్ట్ న్యాయమూర్తికి గుర్తు చేయాల్సిన అవసరం వచ్చింది మతం మారితే కులం మారుతుందని ఏ చట్టంలో ఉందో చట్టసభల్లో చట్టాలను రూపొందించే ప్రభుత్వాలకే తెలియడం లేదని అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులకు గుర్తు చేయాలి. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 124 ప్రకారం ఏర్పాటు చేయబడిన సుప్రీంకోర్టు న్యాయస్థానం కన్నా ఎంతో ముందు ఉన్నటువంటి ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 లలోని రాజ్యాంగ హక్కులను ఎలా కాల రాస్తారంటూ నిలదీస్తున్నాం. దేశంలో కరుడుగట్టిన కష్ట కాలాలు ఏర్పడుతున్నాయి.2023లో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషనర్ నియామక ఎంపికలో సభ్యుడైన సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కమిటీలో కెళ్ళి తొలగించినప్పుడు సుప్రీం ధర్మాసనం ఎందుకు స్పందించ లేదు. దేశంలో పేదవాడు ఆకలికి అలమటిస్తుంటే సుప్రీం ధర్మాసనం. ప్రభుత్వాలను ఎందుకు మందలించడం లేదు . దేశంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలు. దేశంలో నిత్యవసరాల కొరత పెరిగిపోతుండగా ప్రభుత్వాలు పాలిస్తున్న విధివిధానాల వల్ల ప్రజలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను, దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల భారతదేశంలో దరిద్రం పెరిగిపోతుంది. మతం ముసుగులో గోమాతను రక్షించాలంటూ దేశవ్యాప్తంగా నినాదాలు చేస్తున్న దేశభక్తులందరూ గో మాంసాన్ని ఎగుమతులు చేస్తున్న వాడిని ఎందుకు ప్రశ్నించలేదు దేశ ప్రజలందరూ హిందూ ధర్మాన్ని పాటించాలంటూ మాట్లాడుతున్న మాటలకు సంఘీభావం తెలుపుతున్న దేశభక్తులందరూ హిందూ మందిరాలను కూల్చి వేస్తున్న నాయకులను రాజకీయ నేతలను ప్రజా ప్రతినిథులను ఆర్ఎస్ఎస్ వాదులను ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. దేశంలో పెరిగిపోతున్న అప్పులను దగ్గరుండి చూస్తూ కూడా ఏం తెలియనట్లుగా నటిస్తున్న వాళ్లే దేశభక్తులుగా వెలుగొందుతున్నారని గట్టిగా మందలించారు. చివరకు ఎక్కడ సంధి దొరకక మతం మారితే కులం మారుతుందని చండాలమైన బుద్ధితో ఇలాంటి క్లిష్ట సమయాల్లో తప్పుడు సాంకేతాలను దేశంలో ప్రచారం చేస్తుండడం తీవ్ర నేరంగా పరిగణించాల్సి ఉందన్నారు. ఇప్పటికే దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 అమల్లో ఉంటుండగా భారతదేశం లౌకిక దేశంగా 50 సంవత్సరాల పూర్వమే పార్లమెంటు సభల్లో చట్టం చేయబడిందని నేటికీ అది అమల్లో ఉంటుండగా ఇలాంటి దిక్కుమాలిన ప్రచారాలు చేయడం కేవలం రాజకీయ దుర్భివృద్ధి కోసమే అంటూ హెచ్చరించారు. బౌద్ధ హిందూ సిక్కు మతాలు మినహాయిస్తే ఇతర మతాలు ప్రచారం చేయకూడదనేది సనాతన ధర్మిష్టులు అని చెప్పుకునే రాజకీయ పెద్ద మనుషులు ప్రచారాలు చేస్తుండగా భారత రాజ్యాంగంలో మతాల పేర్లతో చిచ్చులు పెట్టకూడదనే ప్రస్తావనే లేనప్పుడు సుప్రీమ్ న్యాయస్థానం దాన్ని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదు అంటూ గుర్తు చేశారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రపంచ దేశాలు ఎక్కడ లేని గౌరవం ఉందని దానిని రాజకీయ స్వార్ధాలకు చట్టాలతో సంబంధం లేకుండా భారత రాజ్యాంగంతో సంబంధం లేకుండా ఇష్టారాజ్యమైన నిర్ణయాలను ఉత్తర్వుల రూపంలో విడుదల చేయడం సుప్రీం ధర్మాసనానికి తగునా భారత అత్యున్నత న్యాయస్థానం కొనసాగించబడుతున్నది భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా మాత్రమే అన్నది గుర్తించాల్సింది. పోయి భారత రాజ్యాంగంలోని హక్కులను ప్రజల స్వేచ్ఛను హారించివేసే నిర్ణయాలు చేసుకోవచ్చుననే హక్కులు ప్రభుత్వాలకు ఎవరిచ్చారు . దేశంలో పెరిగిపోతున్న పేదరికం నిర్మూలించలేని ప్రభుత్వాలు వాటిని పట్టించుకోని ప్రభుత్వాలు సనాతన ధర్మం పేరిట కొందరుదాడులు చేస్తుండగా, మతాల ముసుగులో మరికొంతమంది. దాడులు చేస్తామంటూ రాజకీయ నాయకులు సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అసాంఘిక శక్తులను పెంచి పోషిస్తూ దేశంలో అల్ల కొల్లాలు సృష్టిస్తూ ప్రజల జీవన విధానంపై మతం అనే ముద్రను వేస్తూ మాయదారి రాజకీయాలకు పాల్పడుతూ, దేశంలో పెరిగిపోతున్న మత రాజకీయాల అవకాశవాదాన్ని నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మార్చుకొని దేశ పరిస్థితులను దివాలా తీయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ కోటాను అనుభవిస్తున్న అగ్రవర్ణాలందరూ తక్షణమే షెడ్యూల్ కులాల్లోనికి మారిపోవాలని హేళన చేశారు. డబ్ల్యు పి నెంబర్ 428 కేసు అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్లో ఉండగా మతం మారితే కులం మారుతుందని అత్యున్నత న్యాయస్థానం పేరు చెప్పి షెడ్యూల్ కులాలను బెదిరించడం కేవలం విశ్వాసం లేని వాళ్ళు చేసే పనేనని గుర్తు చేశారు. సుమారుగా 13 రాష్ట్రాలు కలిపి మతపరమైన ఆర్డినెన్స్ చేసుకొని అన్లాఫుల్ కన్వర్జేషన్ ఆఫ్ రిలీజియన్ అను అంశాన్ని అమాన్మెంట్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా గత సంవత్సరం జనవరిలో హత్య చేయబడిన పాస్టర్ డాక్టర్ ప్రవీణ్ పగడాల అట్టి కేసును ఛాలెంజ్ చేస్తూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అందిపుచ్చుకొని ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ ఫ్రీడమ్ ఆఫ్ పీస్ అను అంశాలను రాజ్యాంగ ప్రకారం ఛాలెంజ్ చేసినప్పుడు దళిత క్రైస్తవులను హీనం చేసి మాట్లాడే సన్నాసులంతా అప్పుడు ఎందుకు మాట్లాడలేదు అంటూ తీవ్రంగా మందలించారు. ప్రజా హక్కులను కాపాడాల్సిన అత్యున్నత న్యాయస్థానం మతాలను ప్రేరేపించడం సిగ్గు కరంగా ఉందన్నారు. కేవలం ఒక పాస్టర్ కు జరిగిన కేసును దేశం మొత్తం లోని క్రైస్తవులపై దాడి చేయించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు కోర్టును కోర్టు వెలువరించిన తీర్పును అనుగుణంగా.. మలుచుకోబోతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే దేశంలో పెరిగిపోతున్న దాడులను మరింత పెంచడానికి ఇలాంటి తీర్పులు మతవిద్వేషకులకు దోహదపడగలమని చివరకు మనుషులను చంపిన కేసులు ఉండవని దుస్థితికి ఇలాంటి తీర్పులు మతోన్మాద శక్తులకు సహకారం అందించగలరని గుర్తు చేశారు. అలాంటి సందర్భంలోనే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆర్టికల్ 137 ప్రకారం భారత రాజ్యాంగానికి అనుగుణంగా సవరణ చేసుకునే హక్కు ఉందని తెలిలేని మేధావులంతా మర్చిపోవద్దన్నారు. భారత రాజ్యాంగం ఏర్పడ్డాక రెండు రోజుల తర్వాత సుప్రీంకోర్టు ఏర్పడిందని భారత అత్యున్నత న్యాయస్థానానికి భారత రాజ్యాంగంలోని హక్కులను కాలరాసే అధికారం లేదనేది స్పష్టంగా గమనించాలన్నారు. దేశంలో కులమతాలను పెంచి పోషించడం గమనిస్తుంటే కేవలం క్రైస్తవులను టార్గెట్ గా చేసుకొని ఇప్పటికే వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవులపై దాడులకు ప్రేరేపిస్తున్నాయని దీన్ని బట్టి చూస్తే అత్యున్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిపోయింది అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. అన్నారు. తీర్పునిచ్చిన న్యాయమూర్తి భారత రాజ్యాంగాన్ని ఎందుకు చదవలేదు అంటూ ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19ని ఎందుకు మర్చిపోయారు అంటూ మరొకసారి గుర్తు చేశారు. కేవలం సంవత్సరం రెండు సంవత్సరాల పదవి కాలంలో భారత రాజ్యాంగ మూలాలను మార్చేస్తామంటే ఎలా సాధ్యమవు తుందంటూ తీవ్రంగా మందలించారు. హిందూ మతం బౌద్ధమతం సిక్కు మతం భారత దేశంలో ఫలానా కులస్తులు మాత్రమే అనుభవించాలి అన్నప్పుడు సనాతన ధర్మిష్టులు హిందూ మతం ముసుగులో ఎస్సీలైన హిందువులను ఊచకోత కస్తుండగా సుప్రీం ధర్మాసనానికి ఎందుకు కనిపించడం. లేదన్నారు. దీన్నిబట్టి చూస్తే ఎస్సీలు ఇటు హిందూ మతంలో చేరడానికి లేదు క్రైస్తవ మతంలో చేరడానికి లేదన్నప్పుడు భూమి మీద బ్రతకడానికి వీలు లేదాఅంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని సూటిగా అడిగారు. మతాల ముసుగులో దాడులు చేసే హక్కులు రాజ్యాంగంలో ఎక్కడ ఉన్నాయో తీర్పునిచ్చిన న్యాయమూర్తి వాటి హక్కుల మూలాలను వివరించాలన్నారు. భారతదేశంలో కేవలం ఒకే మతంపై ఆధారపడి జీవించాలన్నప్పుడు భారతదేశం బయట దేశాలతో అన్ని రకాల ఒప్పందాలు ఎందుకు చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. దేశాన్ని పాలించే చాతకాకే న్యాయస్థానాలను ఎన్నికల సంఘాలను అడ్డం పెట్టుకొని కేవలం షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజలను ప్రాణాలు పోయేంతవరకు దాడులు చేయిస్తూ హత్యలు చేయిస్తూ మానభంగాలు చేయిస్తూ రేపులు చేయిస్తూ, ఇలాంటి నవీన యుగంలో అంటరానితనాన్ని అంటగట్టాలని భారతదేశ హక్కులను నాశనం చేస్తున్న బేవర్స్ రాజకీయ నాయకులను తన్ని తరిమికొట్టాలని తీవ్రంగా హెచ్చరించారు. భారత రాజ్యాంగం బ్రతికున్నంత కాలం దళిత క్రైస్తవులను ఎవ్వడు ఏం పీకలేదని ధైర్యంగా చెప్పారు. రాజకీయ ప్రోద్భలంతోనో ఇంకా ఏ ఇతరాత్ర లాలూచీలతోనో దళిత ప్రజలను దళిత క్రైస్తవులను అణిచివేస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇకపై అత్యున్నత న్యాయస్థానంలో జరిగే ప్రతి కేసు ప్రజావాజ్యం కోసం సమయం ఇవ్వాలని కోరారు. ఆర్టికల్ 15 ఆధారంగా మతం కులం లింగం వివక్షత నిషేధం అని స్పష్టంగా తెలుపుతున్నప్పటికిని సుప్రీంకోర్టు ఒంటెద్దుపొగడతో కూడిన తీర్పును వెలువరించడంలో ఎవరిని మెప్పించడం కోసం అంటూ సూటిగా అడిగారు. సుప్రీంకోర్టులో నడిచిన కేసు వాదోపవాదనలలో ప్రభుత్వ న్యాయవాది, ప్రభుత్వ గవర్నమెంటు ప్లీడర్లు ప్రైవేట్ వ్యక్తుల వాదనలకు సహకరిం చడం వలన ఇలాంటి తీర్పు వెలువడదని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు ఉంది అని స్పష్టంగా తెలుపుతుండగా ఎస్సీల నుండి క్రైస్తవ మతంలోనికి మారిన వాళ్లకు మాత్రమే ఆంక్షలు విధిస్తూ మిగతా ఎస్టి బిసి ఓసి మైనార్టీ ఫార్వర్డ్ కమ్యూనిటీస్కు ఈ చట్టంకు ఎందుకు వర్తించదు . 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు హిందూ సిక్కు బౌద్ధులకు మాత్రమే ఎస్సీ హోదా పరిమితం అన్నప్పుడు రాష్ట్రపతి ఉత్తర్వులకన్న ముందు ఏర్పడిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ఆర్టికల్ 25 ఆర్టికల్ 19 లను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదు. అసలు దేశంలో మతం అనేది కారణమే కాదని మనిషి జీవన విధానం వాళ్లకు అనుగుణంగా భావ స్వేచ్ఛ ప్రకటనలను వాక్చాతుర్యాన్ని ప్రకటించుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కులాగా భావించాల్సి ఉంటుందన్నారు. న్యాయస్థానాలు ఉన్నది పేదోని పొట్ట కొట్టడానికా పేదోని జీవనంపై పెత్తనం చేలాయించడానికా దీని కోసమో తీర్పు విలువరించిన న్యాయమూర్తికి తెలియాలన్నారు. రాష్ట్రపతి పాలన అనేది భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిందని భారత రాజ్యాంగం అనేది 1936 లోనే మొదలై 1949లో పూర్తి చేయబడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి తీర్పుల వల్ల న్యాయవ్యవస్థలపై దేశ విదేశాల్లో పూర్తిగా నమ్మకం పోతుందని ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజల పరిస్థితి ఎంత అధ్వానమైన స్థితికి దిగజారిపోయిందో దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాతలు పెట్టే రోజులు దగ్గరపడ్డాయని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా సుమారుగా 296 కోట్ల జనాభా ఉంటుండగా అందులో 280 కోట్లకు పైనున్న జనాభా క్రైస్తవులేనన్న సంగతిని ఎవడు మర్చిపోవద్దన్నారు. దేశం దాటితే దిక్కుమాలిన దరిద్రపు జీవితం కన్నా అధ్వానమైన జీవితాన్ని అనుభవించే నాయకులందరూ దేశంలో అడ్డమైన రాజకీయాలకు పాల్పడుతున్నారు. సగం తెలిసి సగం తెలియ కుండా మీడియా ముసుగు రంగాన్ని అడ్డం పెట్టుకొని దేశ ప్రజలను దేశ వ్యవస్థలను భారత రాజ్యాంగాల హక్కులను తప్పులు గాను, దుష్ప్రచారాలుగాను చేయొద్దని వేడుకున్నారు.

# మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలి.

**మాదిగ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానము**

**మాదిగల ఐక్య వేదిక వనపర్తి.**

వనపర్తి బ్యూరో మార్చి 28 (వార్తా నిర్ణయం)

వనపర్తి జిల్లా జిల్లా కేంద్రంలో శనివారం మాదిగల ఐక్య వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాదిగ కులానికి చెందిన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం దాచ సులోచన కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కదిరే కృష్ణ, డాక్టర్ మోత్కూపల్లి నర్సిములు మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అడిషనల్ డీజీపీ వి ఆర్ ఎస్ గువ్వల బాలరాజు మాజీ శాసనసభ్యులు అచ్చంపేట ముఖ్య అతిథులు గా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, కౌన్సిలర్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రజలకు సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను గౌరవించడం సమాజానికి గౌరవాన్ని




తీసుకువస్తుందని నాయకులు తెలిపారు డాక్టర్ కదిరే కృష్ణ మాట్లాడుతూ సమాజంలో చదువుతోనే ఏదైనా సాధ్యం అవుతుంది అని ప్రతి ఒక్కరు చదువుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు గెలుపొందిన సర్పంచ్ లు ఆత్మ గౌరవంతో సూపరిపాలన అందించాలని వారి పదవి కాలం పూర్తిగా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ అభివృద్ధి చేయాలనీ సూచించారు మిగతా వక్తలు మాదిగలు ఐక్యతతో ముందుకు సాగాలని భవిష్యత్ రాజకీయ చైతన్యం కోసం ప్రతి ఒక్కరు ఏకం కావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు మాదిగల ఐక్య వేదిక సభ్యులు పెద్దింటి వెంకటేష్ గంధం పరంజ్యోతి మంద రాములు మీసాల రాము చిట్యాల తిరుపతి వడ్డేమాన్ రవి దారపోగు నాగరాజు రాజనగరం రాజేష్ గంధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీడీ యాజమాన్యం లకు కూలి పెంపు, యాక్టివిటీ ఆకు జరిమానాల ఎత్తివేత ను పరిష్కరించాలని డిమాండ్ నోటీసులను అందజేశారు

**బిబిపిఎఫ్ వెయ్యి బీడీ లకు 400.రూపాయలకు పెంచాలి. బిబిబీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి మహమూద్.**



చిన్న చింతకుంట మార్చి 28 ( వార్త నిర్భయం); చిన్న చింత కుంటమండలకేంద్రం లో బీడీ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఆర్.ఎన్.రమేష్ అధ్యక్షతన శనివారం నాడు జరిగిన బీడీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం కు ముఖ్య వక్త గా హాజరైన అయన మాట్లాడుతు. 2024ఏప్రిల్ లో జరిగిన బీడీ కార్మికుల వేతన ఒప్పందశీ 2026మర్చి తో ముగుస్తున్నందున. కొత్త వేతనఒప్పందశీ జరుగాల్సి ఉన్నందున వెయ్యి బీడీలకు కనీసం 400ఇవ్వాలని డీమాండ్ చేశారు. గతం లో వెయ్యి బీడీలకు 230యిచ్చే వారని ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. అలాగే ప్రతి బీడీ కార్మికులకు పి ఎఫ్ అమలు చేయాలనీ కేవలం కార్మికుడి వాటా నే పి ఎఫ్ ఖాతా లో జమచేస్తున్నారని కానీ యాజమాన్యం వాటను జమ చేయడం లేదని విమర్శించారు. కనుక కార్మికుడి వాటతో పాటు యాజమాన్యం వాటాను తప్పక జమ అయ్యే విదంగా లేబర్ అధికారులు చర్య లు తీసుకోవాలని సూచించారు. బీడీ కార్మికులు చని పొతే



యిచ్చే గ్రాట్యుటీ 1500నుంచి 5000వరకు పెంచాలని డీమాండ్ చేశారు పి ఎఫ్ డబ్బులు లబ్ధిదారులకు అందకుండా అనేక సమస్యలుఉన్నాయని పిఎఫ్క్లెయిమ్స్ చేసే సందర్భం లో ఆధార్ కార్డు అకౌంట్ లో పేర్లలో తప్పులు దొర్లటం తో క్లెయిమ్ అమౌంట్ లు కార్మికులకు అందడం లేదని కావున కావున బీడీ యాజమాన్యలు లేబర్ అధికారులే తప్పోప్పు లను సరిచేసి పి ఎఫ్ క్లెయిమ్స్ క్లియార్ చేయాలనీ డీమాండ్ చేశారు అనంతరం ప్రదర్శన నిర్వహించడం జరిగింది. తరువాత చింతకుంట లోని బీడీ యాజమాన్యం లకు కూలి పెంపు పి ఎఫ్ గ్రాట్యుటీ ఆకు జరిమానల ఎత్తివేత తదితరసమస్యలు పరిష్కరించాలని డీమాండ్ నోటీసు లను అంద జేశారు. ఈ కార్యక్రమం లో బీడీ వర్కర్స్ యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్. వనపర్తి జిల్లా కార్యదర్శి యస్. రాజు. వనపర్తి జిల్లా కోశాధికారి ఎ. బుచ్చన్న. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్. సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి మండ్ల రాజు. కోశాధికారి బొబ్బిల్లి నిక్షన్ కె. సుజ్ఞానం నర్సింహా. సుధాకర్ శ్రీను ల తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రాజులు వద్దు..అమెరికా వ్యాప్తంగా నిరసనలు.

హైదరాబాద్ మార్చి 28 (వార్త నిర్భయం)

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరిపాలనను, ఆయన అనుసరిస్తున్న విధనాలను వ్యతిరేకిస్తూ అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరగనున్నాయి. శనివారం అమెరికా దేశవ్యాప్తంగా మూడు వేలకు పైగా నిరసన ప్రదర్శనలు జరగను న్నాయని నిర్వాహకులు అంచానా వేశారు. ట్రంప్ నుద్దేశించి ఈ నిరసనల్లో 'రాజులు వద్దు' అని రాసిన ప్లకార్డులను పట్టుకుని నిరసన చేయనున్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది దాటింది. బహుశా ఈ ఏడాది కాలంలో తాజాగా శనివారం జరిగేది అతిపెద్ద నిరసన కార్యక్రమమని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఇరాన్పై చేస్తున్న యుద్ధాన్ని ముగించాలని ఈ సందర్భంగా నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. ట్రంప్ అనుసరిస్తున్న వలసలు, విదేశాంగ విధానాన్ని నిరసనకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.కాగా, ఈ ఉద్యమం యొక్క అధికారిక వేదిక 'ట్రంప్ మమ్మల్ని ఒక నిరంకుశుడిలా పాలించాల నుకుంటున్నారు. కానీ ఇది యునైటెడ్ స్టేట్స్. అధికారం ప్రజల చేతిలో ఉంది. రాజులు కావాలని ఆశించే వారి చేతిలోగానీ లేదా వారి బిలియనీర్ మిత్రుల చేతిలో గానీ కాదు' అని ప్రకటించింది. ట్రంప్ అధ్యక్షుడిగా పదవి చేపట్టిన తర్వాత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఇది మూడవ నిరసన




కార్యక్రమం. ఈ ఆందోళనల్ని ప్రగతిశీల కూటముల నెట్వర్క్ సమయన్వయం చేస్తోంది. మూవ్ఆన్, ఇండివిజిముల్, 50501 వంటి నేషనల్ సంస్థలు నిర్వహణా ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నాయి.

# కాప్రా డివిజన్లో విస్తృతంగా పర్యటించిన డివిజన్ అధ్యక్షుడు బై నవీన్ గౌడ్

**- అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం..**



హైదరాబాద్ బ్యూరో, మార్చి 28 (వార్త నిర్భయం)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రామండలం పరిధిలో కాప్రా డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ శివాపురి మరియు శంక్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి, అక్కడ జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను సమగ్రంగా పరిశీలించారు. కాలనీలలోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని, పార్క్ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధి పనులు నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



ఇచ్చారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సౌకర్యవంతంగా ఉపయోగించుకునేలా వాకింగ్ ట్రాక్లు, బెంచీలు, గ్రీనరీ, లైటింగ్ వంటి సదుపాయాలను మెరుగ్గా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కాలనీలలో మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ పర్యటనలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి గుట్టకు క్రషర్ అడ్డుకునేందుకు జిల్లా ఉన్నత అధికారుల కు తెలియజేసేందుకు భక్తుల సంతకాల సేకరణ



చిన్న చింతకుంట మార్చి 28 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ పరిరక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మన ఇలవేల్పు దైవం.స్వామి వారికి అద్భుతమైన ఏడు కొండలు గల కురుమూర్తి రాయుడు కు కొందరు స్వార్థ పరుల వల్ల ఆ ఏడు కొండల కు ఆపద ఏర్పడ్డది. మన ఇంటి ఇలవేల్పు దైవం గుట్టల మధ్య లో ప్రకృతి ,జీవ వైవిధ్యం ,ఆధ్యాత్మిక త నింపుకొని ఉన్న ఆ స్వామి వారి కి ఇబ్బంది కలిగేలా అక్రమాసురులు క్రషర్ ను ఏర్పాటు చేసి గుట్టలను నిర్వీర్యం చేస్తున్నారు. ఆ స్వామి వారు వెలిసిన శేషాద్రి గుట్ట దీనినే తిప్ప గుట్ట అని కూడా అంటారు.అటువంటి గుట్టలను బ్లాస్టింగ్ చేస్తూ అటు పర్యావరణాన్ని దెబ్బ తీస్తూ జీవన వైవిధ్యం లేకుండా చేస్తూ మైనింగ్ పేరు మీద విధ్వంసం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్న సందర్భం లో స్వామి వారి భక్తులమైన మనమంతా కలిసి అక్కడ ఏర్పరుస్తున్న క్రషర్ ను అడ్డుకునేందుకు జిల్లా ఉన్నత అధికారులకు తెలియజేసేందుకు భక్తుల సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నాం. అందరూ సహకరించాలని శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ పరిరక్షణ సమితి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి చిన్న అడుగు. పెద్ద విజయానికి మార్గం.




జూనల్ ఎజియం వెంకటరెడ్డి.

వనపర్తి జిల్లా కేంద్రంలో నందలి నారాయణ పాఠశాల నందు శనివారం గ్రాజ్యయేషన్ డే'ను ఘనంగా నిర్వ హించారు. విద్యార్థి విద్యా ప్రయాణంలో మరియు వ్యక్తిగత అభివృద్ధిలో ఒక ముక్యమైన మైలురాయిగా నిలుస్తుంది. విద్యార్థులు మధ్య పాఠశాలలోకి ప్రవేశించే ముందు వచ్చే ముఖ్యమైన దశ.విద్యార్థుల శ్రమను గుర్తించటం, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించటం, పాఠశాల సమాజాన్ని బలోపేతం చేయటం మరియు మరింత సతంత్రంగా నేర్చుకునే దశకు మార్పును సూచిస్తుంది. భవిష్యత్తు విద్యా విజయాలను ప్రోత్సహించటం, సమూహ భావనను పెంపొందించటం సామాజికత మరియుప్రాథమిక విద్య పూర్తి చేసిన సందర్భంగా ఆనందంగా విద్యార్థులు జరుపుకునే ప్రత్యేకమైన రోజు ఇది అని పాఠశాల (బ్రాణ) శ్రీఖపాల్ బయందర్ గారు తెలిపారు. ఈ వ్యానమం 5 వ తరగతి నుంచి 6వ తరవాతికి్రాఇ నుంచి 1వ తరగతి ; వెళ్లే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ క్యా క్రమానికి నారాయణ విద్యాసంస్థల మహబూబ్ నగర్ జూనల్ ఎజియం వెంకటరెడ్డి చాంప్స్ కో-ఆర్డినేటర్ రీనా గుప్తగారు, వైస్ ప్రన్సిపాల్ షర్మిక గారు, కిడీ కి. ఆతినేటర్ మాధురి గారు, వైస్రీక్నిపాల్ రవళి గారు, ఎ.ఓ (ఊా.వా) శంకర్ రెడ్డి గారు, ఉపాధ్యాయలు, విదారలు పాల్గొన్నారు. చిన్నారులను ఈ సందర్భంగా అభినందిస్తూ, వారి ద్వారా ప్రదర్శించబడిన సాంస్కృతిక క్యాక్రమాలు తుంపరులను ఆకట్టున్నట్లు బించి ప్రిన్సిపాల్ బయందర్ గారు తెలిపారు.

## ప్రజా ప్రతినిధులకు మానసిక ఉల్లాసం ఎంతో అవసరం

**శాసనసభ్యుల క్రీడా సంబరం.**

**ఎల్బీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం**

**ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహం నింపేందుకే ఈ క్రీడలు:**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, మార్చి 28 :(వార్త నిర్భయం) రాష్ట్ర శాసనసభ్యుల పని ఒత్తిడిని తగ్గించి, వారిలో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు రూపొందించిన 'తెలంగాణ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్-2026' (మొదటి ఎడిషన్) నగరంలోని ఎల్బీ స్టేడియంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి, బెలూన్లను గాల్లోకి ఎగురవేసి ఈ క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో నిమగ్నమయ్యే ప్రజాప్రతినిధులకు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఒకే వేదికపై క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. ఈ ప్రారంభోత్స వంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.